# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 342 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 22 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై

# ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చ

### బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం

### ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా అమలు కాలేదు

### గ్యారంటీలకు చట్టబద్దత కోరుతూ ప్రైవేటు మెంబర్ ప్రవేశపెట్టనున్నామని వెల్లడి

**హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం)**



ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయిందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారమే ప్రైవేటు బిల్లు : సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని, అభయహస్తం అనే దస్త్రంపై రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారని, ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్దత కోరుతూ ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్నామని ప్రకటించారు. వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో తాము ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించామని, తాము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నామని అన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే అయినందున ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు.

**ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలి :**

మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారని, వెంటనే అమలు చేయాలని ..మిగతా 2లో



# ఫాంహౌస్ సీజ్

### మొయినాబాద్ డ్రగ్స్ కేసు..పైలెట్ రోహిత్ రెడ్డికి షాక్!

### అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు గుర్తించారు రెవెన్యూ అధికారులు

**హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

సంచలనం రేపిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్‌ను సీజ్ చేసినట్లు తెలిసింది. ఫాంహౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా మొయినాబాద్ ఫాంహౌస్ సీజ్ చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ కేసులో డ్రగ్స్ పెడ్లర్ అభిషేక్ సింగ్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఫాంహౌస్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందినదనే విషయం తెలిసిన సంగతే. తాజాగా పైలెట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీకి హాజరైనవారి వాహనాలను కూడా సీజ్ చేశారు. మొయినాబాద్ ఫాంహౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లుగా రెవెన్యూ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఈ ఫాంహౌస్‌ను సంయుక్తంగా సీజ్ చేసినట్లు తెలిసింది.

**కీలక మలుపు తిరిగిన కేసు**

మరోవైపు మొయినాబాద్ డ్రగ్స్ కేసు తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో కలకలం రేపింది. ఇటు బీఆర్ఎస్ నేత పైలెట్ రోహిత్ రెడ్డి, అటు టీడీపీ ..మిగతా 2లో

## రాష్ట్రాలకు అదనంగా 20%

# కమర్షియల్ గ్యాస్



**న్యూఢిల్లీ, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా గ్యాస్ కొరత నెలకొన్న వేళ రాష్ట్రాలకు కేంద్ర పెట్రోలియం సహజ వాయువుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ లేఖ రాశారు. రాష్ట్రాలకు అదనంగా మరో 20 శాతం కమర్షియల్ గ్యాస్ అందించనున్నట్లు తెలిపారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత నేపథ్యంలో కేంద్ర సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 23 నుంచి అదనంగా 20 శాతం కమర్షియల్ గ్యాస్ సరఫరా చేయనుంది కేంద్ర ప్రభుత్వం. ఇటీవల 10 శాతం కమర్షియల్ గ్యాస్ సరఫరాను పెంచింది

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు

**హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు తెలుగు సంవత్సరం ఉగాది పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా బిజెపి కార్యవర్గంలో చోటు దక్కిన నాయకులు, నాయకురాళు ృ మర్యాదపూర్వకంగా కేంద్రమంత్రిని బర్కత్పురా లోని ఆయన కలిశారు. కేంద్ర మంత్రులని కలిసిన వారిలో వనితారెడ్డి, ఇందిరా రెడ్డి, రాధిక దేశ్ పాండే తదితరులు ఉన్నారు.




కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు


## కాంగ్రెస్ బడ్జెట్ డొల్ల...

# అభివృద్ధికి నిధులు ఎక్కడ?




విలేకరుల సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

### ఆరు గ్యారంటీలు మాటల్లోనే...కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు సున్నా

### దళిత మహిళ టీ స్టాల్ తొలగించొద్దు...లోన్లు ఎలా చెల్లిస్తారు?

### అసెంబ్లీలో సమస్యలు చెప్పేందుకు అవకాశం లేదు

### జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 21(ప్రభాత ఉదయం):**

జిల్లా కేంద్రంలోని జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఆరు గ్యారంటీలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుంది గానీ ఆరు పైసలు కూడా ఖర్చు చేయలేదని, ..మిగతా 2లో



## కాంగ్రెస్‌కు జీవన్ రెడ్డి 'గుడ్ బై'?

### రంజాన్ వేళ బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రార్థనలు!

**హైదరాబాద్, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ ఉద్ధండుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలుచుంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న ఆయన, నేడు రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొనడం ..మిగతా 2లో



## ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోన్

### ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలిపిన పీఎం

**న్యూఢిల్లీ, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇరాన్ అధ్యక్షుడికి ఈద్, నౌరోజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛను కాపాడడం, సముద్ర రవాణా ..మిగతా 2లో

# కొత్తకోటలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

### టెలి కాన్ఫరెన్స్ ద్వారా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

### మాజీ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ నివాసంలో పండుగ వంటకం "సేమియాను" సేవించి మతసామరస్యాన్ని చాటిన బిఆర్ఎస్ నేతలు

**కొత్తకోట, మార్చి 21(ప్రభాత ఉదయం)**





మున్సిపాలిటీ కేంద్రంలోని 'ఈద్గా' వద్ద మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేసి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. "ఈద్-ఉల్-ఫితర్" నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనము చేసుకొని 'ఈద్' శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈద్గా పక్కన గల ముస్లిం స్మశాన వాటికకు వెళ్లి మృతి చెందిన వారి వారి కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి గులాబీ పూలు సమర్పించి నివాళి అర్పించారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముస్లిం సోదరులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా "ఈద్గా" వద్ద పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని ముస్లిం సోదరులను కలుసుకొని 'ఈద్ శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు.మాజీ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ నివాసంలో, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాబా నివాసంలో మాజీ కో అప్షన్ వసీంఖాన్ నివాసంలో వేరువేరుగా బి ఆర్ ఎస్ నేతలు పాల్గొని పండుగ ప్రత్యేక వంటకం "సేమియాను" సేవించి మతసామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ ,మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ మార్కెట్ చైర్మన్ సాక బాల నారాయణ ,మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి ,15వ వార్డు నూతన కౌన్సిలర్ నారమన్ అయ్యన్న ,ఐటీఐ చైర్మన్ గంగాధర్, అధికార ప్రతినిధి గాడిలా ప్రశాంత్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అడ్వకేట్ యాదగిరి, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు గని,5వ వార్డ్ కౌన్సిలర్ మంజుల రామకృష్ణ యాదవ్,మాజీ కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్,మాజీ కో అప్షన్ సభ్యులు అద్వానీ శ్రీను,వహీద్ అలీ,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చాపల భాస్కర్,మాజీ వార్డు సభ్యులు ఎండీ రజియోద్దీన్,పట్టణ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీ,పట్టణ ప్రధాన కార్యదర్శి తాహేర్ బాబా, బి ఆర్ ఎస్ నాయకులు మేఘా రెడ్డి,పాపయ్య గారి రవీందర్ రెడ్డి,సంధ్యా శ్రీను, వై ఎస్ రాజశేఖర్,వికాస్,చింటూ, మహేష్,మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు తాజ్,కొత్తకోట లైబ్రేరియన్ తాజోద్దీన్,షకీల్ తదితరులు పాల్గొని పండుగ వంటకం 'సేమియాను' సేవించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇదిలా ఉండగా మాజీ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్,ప్రస్తుత బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్ గారు మాజీ కౌన్సిలర్ ఖాజా మైనొద్దీన్ నివాసంలో పాల్గొని పండుగ వంటకం సేమియాను సేవించి మతసామరస్యాన్నిలి చాటారు

### ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై

# ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చ

మొదటి పేజీ తరువాయి...

కేటీఆర్ డిమాండ్ చేశారు. పింఛను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామన్నారని, వెంటనే పెంచాలని అన్నారు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు ఇస్తామన్నారని, వెంటనే ఇవ్వాలని, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్నారని, అదీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము పెట్టే బిల్లు పాస్ అయితే హామీలన్నీ చట్ట ప్రకారంగా అమలవుతాయని స్పష్టం చేశారు. తాము పెట్టే బిల్లుకు మద్దతు ఇవ్వాలని ప్రజలు వారి ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలని కోరారు.

"వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో మేము ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించాం. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ ప్రవేశపెట్టనున్నాం. మేము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నాం. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలి. ఆరు గ్యారంటీలపై సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయింది రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారు. అభయహస్తం అనే దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారు. ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదు" - కేటీఆర్

# ఫాంహౌస్ సీజ్

మొదటి పేజీ తరువాయి...

ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అరెస్ట్ కావటం సంచలనం రేపింది. అయితే స్టేషన్ బెయిల్ మంజూరు కావటంతో పుట్టా మహేష్ విడుదలయ్యారు. పైలెట్ రోహిత్ రెడ్డి ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందానికి అప్పగించింది. ఈ క్రమంలోనే సిట్ దర్యాప్తులో కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్ అభిషేక్ సింగ్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన అభిషేక్ సింగ్.. డ్రగ్స్ చేరవేస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు.మొయినాబాద్ ఫాంహౌస్ కేసు నిందితుల్లో ఒకరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారం ఆధారంగా సిట్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పైలెట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీకి.. అభిషేక్ సింగ్ డ్రగ్స్ సరఫరా చేసినట్లు తెలిసింది.

అభిషేక్ సింగ్ వద్ద నుంచి హైదరాబాద్ ఓఆర్ఆర్ వద్ద రోహిత్ రెడ్డి డ్రైవర్ శరత్ డ్రగ్స్ తీసుకున్నట్లు సమాచారం. తాజాగా డ్రగ్స్ పెడ్లర్ అభిషేక్ సింగ్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో.. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అభిషేక్ సింగ్ కాల్ డేటాను సైతం సిట్ బృందం పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

# కాంగ్రెస్‌కు జీవన్ రెడ్డి 'గుడ్ బై'?

మొదటి పేజీ తరువాయి...



రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. కేవలం పండుగ శుభాకాంక్షలు చెప్పుకోవడమేనా? లేక ఇది 'గులాబీ' గూటికి చేరేందుకు వేసిన తొలి అడుగా? అన్న చర్చ ఊపందుకుంది.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుండి జీవన్ రెడ్డి తీవ్ర అసహనంతో ఉన్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న తన కంటే, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం ద్వారా ఆయన తన నిరసనను బహిరంగంగానే వ్యక్తపరిచారు. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన దూరంగా ఉంటున్నారు.

నేడు రంజాన్ ప్రార్థనల అనంతరం బీఆర్ఎస్ ముఖ్య నేతలతో జీవన్ రెడ్డి చాలా సేపు ఏకాంతంగా ముచ్చటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ప్రత్యర్థి పార్టీ నేతలతో ఇంత ఆత్మీయంగా కనిపించడం వెనుక రాజకీయ వ్యూహం ఉందనేది విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటికే తన అనుచరులతో చర్చలు పూర్తి చేసిన జీవన్ రెడ్డి, త్వరలోనే తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని తెలిపారు.

### ఇరాన్ అధ్యక్షుడితో

# ప్రధాని మోదీ ఫోన్

మొదటి పేజీ తరువాయి...

మార్గాలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. అంతేకాదు ఇరాన్‌లో ఉన్న భారత పౌరుల భద్రతకు సంబంధించి అక్కడి ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు.

**దౌత్య సంబంధాలు**

ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులు చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరాన్ అధ్యక్షుడితో మోదీ మాట్లాడడం ఇదే రెండోసారి. అంతకు ముందు మార్చి 12న ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. అప్పుడు ఇరాన్ అధ్యక్షుడు యుద్ధ పరిస్థితుల గురించి వివరించారు. అయితే భారత్ మొదటి నుంచి అన్ని సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలని, ఇదే తమ స్థిరమైన విధానమని స్పష్టం చేస్తూ వస్తోంది. వాస్తవానికి పశ్చిమాసియా సంక్షోభం మొదలైనప్పటి నుంచి ప్రధాని మోదీ - సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా తదితర దేశాల నాయకులతో సంప్రదింపులు జరిపారు.

**వార్ ఎఫెక్ట్**

గత మూడు వారాలుగా ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులు నిరంతరాయంగా కొనసాగుతూ ఉన్నాయి. ముఖ్యంగా ఇరాన్ ప్రతీకార దాడులకు దిగి ఇజ్రాయెల్‌తో సహా, తన పొరుగు దేశాల్లో ఉన్న అమెరికన్ మిలటరీ బేస్‌లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తోంది. అంతేకాదు ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతం మేర జరిగే హర్మూజ్ జలసంధిని తన నియంత్రణలోకి తీసుకుంది. దీనితో ప్రపంచవ్యాప్తంగా చమురు సహా మిగతా ఇంధన సమస్యలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ కొన్ని ఎంచుకున్న చమురు నౌకలను మాత్రమే హర్మూజ్ గుండా వెళ్లేందుకు అనుమతి ఇస్తోంది.

**ఇరాన్ ప్రస్తుత పరిస్థితి ఏమిటి?**

అలీ ఖమేనీ మృతి తర్వాత, ఆయన కుమారుడు మోజ్తబా ఖమేనీ ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యారు. ఆయన కూడా యుద్ధ రంగంలో తగ్గేది లేదంటున్నారు. అందుకే అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులు కొనసాగిస్తున్నారు.



## రంజాన్ నుండి ఎంతో నేర్చుకోవాలి:

### ధరూర్ మండలం యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమీర్ ముజాహిద్

**గద్వాల జిల్లా ప్రతినిధి (ధరూర్), మార్చి 21(ప్రభాత ఉదయం)**

రంజాన్ మాసం నుండి నేర్చుకోవాల్సిన ఎన్నో గొప్ప విషయాలు ఉన్నాయని, ఆధ్యాత్మికంగా సహనం, ప్రేమ, వ్యక్తిత్వాన్ని నేర్పిస్తుందని ధరూర్ మండలం యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమీర్ ముజాహిద్ పేర్కొన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ పర్వదినాన్ని శనివారం ధరూర్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ధరూర్ మండల కేంద్రంతో పాటు ఉప్పేర్, మార్లబీడు, చింతరేవుల, రేవులపల్లి,మన్నాపురం, తదితర గ్రామాలలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఖురాన్ సూక్తులను బోధించారు. అనంతరం చిన్నాపెద్దా అనే తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థించినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు.



## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి21(ప్రభాత ఉదయం)**

రంజాన్ పండుగను పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్, జనరల్ సెక్రటరీ అజిత్ కుమార్, యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.




## సేవాభావంతో సమాజ నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21(ప్రభాత ఉదయం)**

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవతా సిద్ధాంతాలను ఆధారంగా చేసుకుని, సేవాభావంతో సమాజ నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలనే సంకల్పంతో ఈ ప్రశిక్షణ మహాభియాన్ నిర్వహించినట్లు బీజేపీ జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం కేటిదొడ్డి మండలం వెంకటపురం గ్రామంలో బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీపాద రెడ్డి ఆధ్వర్యంలో "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్--2026" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సిద్ధాంతబద్ధమైన రాజకీయ అవగాహన, సంస్థాగత బలోపేతం, ప్రజా సేవా దృక్పథం వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత్యోదయ ద్వారా సంతృత్యుత్తత కేంద్ర ప్రభుత్వ పథకాలు ,కార్యకర్తల వికాసం, వికసి భారత్ ముందున్న సవాలు, బిజెపి పాత్ర మీడియా సంబంధాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి , సీనియర్ నాయకులు శివారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, నాయకులు ఎర్ర భీమ్ రెడ్డి,గోవిందు, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ బడ్జెట్ డొల్ల... అభివృద్ధికి నిధులు ఎక్కడ?

మొదటి పేజీ తరువాయి...

ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా డొల్ల.. అందులో పెద్ద మోసం దాగి ఉందని, మసీపూసి మారేడు కాయలు అమ్మినట్టుగా ఉందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.3.85 లక్షల కోట్లు ఖర్చు చేసి పెద్ద ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు.

**ముఖ్య ప్రాజెక్టులు:**

కాలేశ్వరం ప్రాజెక్టు, పాలేరు వద్ద పంచరామదాసు ప్రాజెక్టు,,పాలమూరు ఎత్తిపోతల పథకం, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి తర్వాత అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులను చూపాలన్నారు. బిఆర్ ఎస్ హయాంలో వరంగల్ హెల్త్ సిటీ కోసం రూ.1500 కోట్లతో 24 అంతస్తుల భవనం నిర్మాణం చేశామని, దేవాదుల ప్రాజెక్టుకు రూ.15వెల కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశామని చెప్పారు. రైతుబంధు కింద 11 దఫాల్లో రూ.72వెల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, రైతు బీమా కింద లక్ష 35 వేల మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చెల్లించామని చెప్పారు. కాంగ్రెస్ బడ్జెట్ జీరో బడ్జెట్ అని, అసెంబ్లీలో నియోజకవర్గం సమస్యలు చెప్పేందుకు అవకాశం లేక, మంత్రుల ను అడగాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. బిఆర్ఎస్ పోరాటంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తోందని, జనగామ జిల్లా ప్రధాన సమస్య అయిన గానుగుపాడు బ్రిడ్జి కోసం మంత్రిని నాలుగు సార్లు అడగాల్సి వచ్చిందని గతంలో మంజూరు చేసిన రోడ్లకు నిధులు కేటాయించడం లేదని,బ్రిడ్జిల నిర్మాణంపై అడిగితే ప్రభుత్వం స్పందన లేకుండా నిమ్మకు నిరీత్తిన విదంగా ఉందన్నారు.గతంలో అసెంబ్లీలో సమస్యలు లేవనెత్తితే సమాధానాలు వచ్చేవి. ఇప్పుడు అలాంటిది లేదని, ప్రస్తుతం కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోవడంతో పనులు చేయడానికి ముందుకు రావడం లేదని, గతంలో ఒక కాంట్రాక్టర్ పిలిస్తే పదిమంది వచ్చేవారు. ఇప్పుడు అ పరిస్థితి మారిందని, పనులు చేస్తే డబ్బులు రావని ముందుకు రాదవడం లేదన్నారు. రైతుబంధు ఇవ్వకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పూర్తిగా తగ్గిదన్నారు. మళ్లీ అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వస్తే బడ్జెట్‌పై చర్చిస్తానని . నియోజకవర్గం సమస్యలు, సాగునీటి అంశాలపై మంత్రులను, ముఖ్యమంత్రిని కలిసి ప్రస్తావిస్తానని,.చెరువులు నింపే అంశాన్ని కూడా అసెంబ్లీలో దృష్టికి తీసుకెళ్లుతానన్నారు.. వనిత టి స్టాల్, విజయ డైరీ పార్లర్ ను తొలిగించవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళాలను కోటీశ్వర్లను చేస్తామని గొప్పలు చెప్పుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర డిఆర్డిఎ ఆధ్వర్యంలో అప్పటి కలెక్టర్ దళిత మహిళ పాలమాకుల చిన్న మంజుల కు లోన్లు ఇచ్చి వనిత టీ స్టాల్ ను ప్రారంభించారు. జిల్లా కు నూతన కలెక్టర్ గా వచ్చిన సందీప్ కుమార్ ఝా దళిత మహిళ లోన్లతో పెట్టిన టి స్టాల్ ను తొలగించడం కోసం విశ్వప్రయత్నాలు చేయడం మానుకోవాలిని, టీ స్టాల్ తొలగిస్తే మహిళలు తీసుకున్న లోన్లు ఎలా చెల్లిస్తారో అధికారులు ఆలోచించాలన్నారు. టి స్టాల్ ను తిలగించవద్దని కలెక్టర్ కు మరో మరు లెటర్ ఇస్తానన్నారు ఈ సమావేశం లో బిఆర్ఎస్ కౌన్సిలర్ లు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల లో ఘనంగా రంజాన్ వేడుకలు



ప్రేమావతిపేట లోని మసీదు వద్ద ముస్లిం సోదరులు



మైలార్ దేవుపల్లి కి చెందిన అజ్ హర్ ఇంటి వద్ద బీజేపీ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు



సీపీఐ కార్యాలయంలో...

**బుద్వేల్, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో శనివారం రంజాన్ వేడుకలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్, ఇంద్రానగర్ లోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బీజేపీ నాయకులు మైలార్దేవుపల్లి కి చెందిన అజహర్ నివాసానికి వెళ్లిన ఆ పార్టీ మాజీ కార్పోరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి తో పాటు నాయకులు రావుల భాస్కర్. అడికె జనార్ధన్ తదితరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమావతిపేట్ మసీదు లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుద్వేల్ లోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను నిర్వహించారు. అందరు కలసి భోజనాలు చేశారు.

జన చైతన్య కాలనీ లోని ఘుడా బెగ్ మసీదులో మాట్లాడుతున్న మజ్లిస్ నాయకులు సర్ఫరాజ్ సిద్ధిఖి →





## సీతారాముల కళ్యాణ మహోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ

**ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన అవధూత శ్రీశ్రీశ్రీ ఎల్లప్ప గురూజీ మల్లేశప్ప తాత ఆశ్రమం దేవాలయ గురువు గోవిందరెడ్డి.**

**గద్వాల జిల్లా ప్రతినిధి (ధరూర్), మార్చి 21 ( ప్రభాత ఉదయం)**

మండలంలోని నీలహళ్లి గ్రామంలో ఈనెల 27వ తేదీన శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు రామాలయ దేవస్థాన గురువు గోవింద రెడ్డి తెలిపారు. ఈ నెల 27న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం గోడ పత్రికలను నీలహళ్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో రామాలయం దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామాలయ గురువు గోవిందరెడ్డి మాట్లాడుతూ...నీలహళ్లి లో గల సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి కొలువుదీరిన దేవాలయంలో ఈనెల 27వ తేదీన శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగనున్నాయని తెలిపారు. ఆరోజు ఉదయం 7:30 నిమిషాలకు స్వామివారి పంచామృత అభిషేకం అర్చన మహా మంగళహారతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 8:30 నిమిషాలకు విష్ణు పంచ సూక్తములతో హోమా కార్యక్రమం మహా పూర్ణాహుతి మరియు ఉదయం 11:45 నిమిషాలకు సీతారాముల కళ్యాణ ఘట్టం చేరుకొని సీతమ్మకు శ్రీరాముడు తాళిని సమర్పిస్తారని అన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ రామభక్త బృందం కమిటీ సభ్యులు శివరాజ,హనుమంతు, బలరాం గౌడ్, సిద్ధ రామప్ప, రామాంజనేయులు, రంగప్ప, సాలే ఈరన్న తోపాటు కృష్ణమూర్తి, సవరప్ప, మాజీ సర్పంచ్ రంగ స్వామి, నాగేంద్ర, మునేప్ప, రాము, మాజీ సర్పంచ్ ఇస్మాయిల్, సురేష్ ,బొడ్డు రంగప్ప, కావలి శీను , సీతారాములు, రేలింగి, రంగస్వామి, చింతలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పారిశుధ్య కార్మికుడు మృతి

**బుద్వేల్, మార్చి 21 (ప్రభాత ఉదయం) :**



యాదయ్య

పనిచేస్తున్న చోట పారిశుధ్య కార్మికునికి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. ఈ సంఘటన అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హుడా కాలనీలో శుక్రవారం జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... శివరాంపల్లికి చెందిన కె యాదయ్య (45) హుడా కాలనీ ప్రాంతంలో వాసవీ స్వయం సహాయక సంఘం తరపున పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఉదయం పనికి వచ్చిన యాదయ్యకు గుండెపోటు రావడంతో అతన్ని తోటి కార్మికులు ఆనుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు ఆసుపత్రిలో యాదయ్య మరణిం చాడు. చనిపోయిన యాదయ్య గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో కార్మిక నాయకులు వనంపల్లి జైపాల్రెడ్డి పారిశుధ్య విభాగం అదనపు కమిషనర్ ఎన్ రవి కిరణ్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. స్పం దించిన రవికిరణ్ అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య కు ఫోన్ ద్వారా యాదయ్య దహన సంస్కారాలకు రూ.20వేలు చెల్లించాలని కోరగా, సమ్మయ్య యాదయ్య కుటుంబ సభ్యులకు రూ. 20వేలు ఆన్లైన్ ద్వారా పంపించారు.



1) వీధి వ్యాపారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న అధికారి




2) పథకాలపై వీధి వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న డిపిఓ స్వాతి

## వీధి వ్యాపారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: డిపిఓ స్వాతి

**రాజేంద్రనగర్, మార్చి21 (ప్రభాత ఉదయం)**

వీధి వ్యాపారులు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార అభివృద్ధి సాధించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిపిఓ స్వాతి సూచించారు. శనివారం ప్రభుత్వం చేపట్టిన99 రోజుల ప్రజా పాలన -- పట్టణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఆహార భద్రత నమోదు మేళా ( ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ) నిర్వహించారు. ఈ మేళాలో చిన్న స్థాయి ఆహార వ్యాపారులు పాల్గొని తమ వ్యాపారాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.ఈ కార్యక్రమం జిహెచ్ఎంసి రాజేంద్ర నగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ వద్ద డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, డాక్టర్ రజినికాంత్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు పథకాలపై అవగాహన కల్పించారు.ఈ డ్రైవ్లో యు సి డి టీమ్ కూడ పాల్గొని వీధి వ్యాపారులకు పథకాల వల్ల చేకూరి లబ్ది వివరాలను తెలియజేశారు.ఈ మేళా ద్వారా ఆహార భద్రత ప్రమాణాలపై వ్యాపారులకు అవగాహన కల్పించడంతో పాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేశారు.



చిరు వ్యాపారులకు ధృవీకరణ పత్రాల ను అందచేస్తున్న అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య

## చిరు వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ఎ సర్టిఫికెట్లు

**బుద్వేల్, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

చిరువ్యాపారుల వివరాలు సేకరించి వారికి ఎఫ్ఎస్ఎస్ఎఐ దృవీకరణ పత్రం జారీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య తెలిపారు. శనివారం బుద్వేల్ లో గల అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్యరెడ్డి తో కలసి చిరువ్యాపారుల దరఖాస్తులను ఆన్లైన్ లో స్వీకరించి వారికి దృ వీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వి సమ్మయ్య మాట్లాడుతూ, చిన్న చిన్న అహార పదార్థాలు విక్రయించే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నిభందనలను గురించి వివరించామన్నారు. ఎఫ్ఎస్ఎస్ఎఐ దృవీకరణ సర్టిఫికెట్ ఉన్న వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క చిరు వ్యాపారి సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఆటో దొంగ కు దేహ శుద్ధి

## ఆటో దొంగకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

**బుద్వేల్, మార్చి 21 (ప్రభాత ఉదయం):**

అత్తాపూర్ కుల్దీప్ వైన్స్ ఆవరణలో పార్కు చేసిన శేఖర్ అనే వ్యక్తికి చెందిన ఆటోను దొంగిలించి లంగర్ హౌజ్ టిప్పుఖాన్ బ్రిడ్జి వద్ద పార్కు చేసి మరొక ఆటో ను దొంగిలించడానికి వచ్చిన ఓ వ్యక్తిని వైన్స్ నిర్వాహకులు, ఆటో యజమాని గుర్తించి దేహశుద్ధి చేశారు. అనంతరం ఆటో దొంగ ను అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... శనివారం మద్యాహ్నం అత్తాపూర్ కుల్దీప్ వైన్స్ దగ్గర పార్కు చేసిన ఆటోను ఓ వ్యక్తి దొంగిలించి తీసుకువెళ్లాడు. టిప్పుఖాన్ బ్రిడ్జి వద్దకు వెళ్లగానే ఆటో గేర్ వైర్లు తెగిపోవడంతో దానిని అక్కడనే వదిలి మరో ఆటో ను దొంగిలించడానికి కుల్దీప్ వైన్స్ దగ్గరకు వచ్చాడు. అప్పటికే ఆటో పోయిన విషయాన్ని పనిగట్టిన యజమాని శేఖర్ వైన్స్ లో ఉన్న సీసీ కెమెరా పుటేజీని పరిశీలిస్తున్నారు. ఆటోను తీసుకువెళ్లిన వ్యక్తి తిరిగి వైన్స్ దగ్గర తచ్చాడుతుండగా పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.



రాజేంద్రనగర్ లోని మొక్క జొన్న కేంద్రం




మొక్క జొన్న అంటే ఇష్టం అనే లోగో

## ఈ నెల 23న మొక్కజొన్న జర్మ్ ప్లాజమ్ డే పై వర్క్ షాప్

**బుద్వేల్, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లోని వింటర్ నర్సరీ కేంద్రంలో ఈ నెల 23న మొక్కజొన్న జర్మ్ ప్లాజమ్ డే కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆ సంస్థ శాస్త్రవేత్తలు సన్నాహాలు చేసున్నారు. లూధియానా లో ని భారతీయ మొక్క జొన్న పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి 100 మంది మొక్కజొన్న శాస్త్రవేత్తలు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా దేశంలో భవిష్యత్తులో మొక్కజొన్న ఉత్పత్తులు పెరగడానికి కావాల్సిన విషయాలపై ఈ సం దర్బంగా చర్చించనున్నట్లు మొక్రజొన్న శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ తెలిపారు. భారత దేశంలో అత్యంత బహుముఖ ఉపయోగాలున్న పంటలలో మొక్కజొన్న ఒకటని, ఇది ఆహారం, పశువుల మేత, పచ్చి అహారం, ఇంధనం, పారిశ్రామిక రంగాలలో కీలకపాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. దేశంలో 12 మిలియన్ హెక్టార్లకు పైగా మ...

# గద్వాల జిల్లాలో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు



రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మండల కృష్ణమోహన్ రెడ్డి..



ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జిల్లా కలెక్టర్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ను జోగులాంబ గద్వాల జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం శనివారం రంజాన్ను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈద్ అల్ ఫితర్ పర్వదినం సందర్భంగా మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలతో వేలాదిమంది ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పవిత్రతను చాటి చెప్పారు. రంజాన్ సందర్భంగా గద్వాల పట్టణంలోని ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్ధనలకు వేలాది మంది ముస్లింలు తరలివచ్చారు. చిన్నా పెద్దా అన్న తారతమ్యం లేకుండా కుటుంబ సభ్యులంతా కొత్త బట్టలు ధరించి, భక్తిభావంతో ప్రార్ధనలకు వచ్చారు. ఈ



ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ప్రార్థనలలో మత గురువులు మత పెద్దలు, ముత్తువలిలు రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి, విశిష్టత గురించి బోధనలు నిర్వహించారు. గద్వాల్ పట్టణం ఈద్గా వద్ద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రార్థన చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థనలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు, వైస్ చైర్మన్ శంకర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, బీఅర్ఎస్ పార్టీ నియో జకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, నాయకులు గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ప్రార్ధనల అనంతరం వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ప్రార్ధనల సందర్భంగా ఈద్గా మైదానం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.

### రానున్న శ్రీరామనవమి వేడుకలలో భక్తులకు ఎలాంటి

# అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలి

## టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

ఈనెల 27 శ్రీరామ నవమి సందర్భంగా కూకట్ పల్లి రామాలయశీతో పాటు మిగిలిన ఆలయాల్లోనూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధికారులకు సూచించారు. కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ సీత రామచంద్రస్వామి దేవాలయం లో స్వామి వారిని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దర్శనం చేసుకుని, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీ రామ నవమి రోజు జరగనున్న రాములవారి కళ్యాణం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై రమేష్ శనివారం కూకట్ పల్లి రామాలయంలో వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులతోపాటు రామాలయం కార్యనిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీ రాముల వారి కళ్యాణం సందర్భంగా ఆలయాల్లో భక్తులు రద్దీని, వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరుతోపాటు అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని పోలీసు వారికి అటు అగ్నిమాపక శాఖ అధికారులతోనూ రమేష్ మాట్లాడారు. భోజనాల సమయంలో రద్దీ, తొక్కిసలాట లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, గుడెపు నాగరాజు, లక్ష్మయ్య, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఎం. శ్రీనివాసరావు, జి.నాగేశ్వర రావు, మేకల సుదర్శన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత

**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ శంశిగుడా ప్రాంతంలో గల ముస్లిం మైనారిటీ సోదరులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత కలిసి ఈద్ ఉల్ పితర్ రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ మైనారిటీ సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత పవిత్రంగా భావించే ఈ రంజాన్ నెల మొతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష నిర్వహిస్తూ వారి అల్లను వేసుకోవడం జరుతుందన్నారు. ఈ శుభసందర్భంలో రంజాన్ నెల పూర్తి చేసుకొని ఒకరిని ఒకరు కలుసుకొని ఈద్ ముబారక్ చెప్పుకోవడం అనవహితి కనుక నేను ఈ రోజు పలువురి మైనారిటీ సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది అని వారు అన్నారు



రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న
గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డి లు

### రామకృష్ణాపురంలో ఘనంగా

# రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన**
**మండల సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి**

**కొత్తకోట, మార్చి 21(ప్రభాత ఉదయం)**

కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో పవిత్ర రంజాన్ రోజు ముస్లిం సోదరులు గ్రామ ఈద్గా శనివారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఆ లింగనం చేసుకుని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామ ముస్లిం సోదరులకు వనపర్తి రోడ్ మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమిరెడ్డి, ఎం శ్రీనివాసులు సర్పంచ్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



### రంజాన్‌ను ముస్లిం సోదర

# సోదరీమణులందరు ఆనందంగా జరుపుకోవాలి

**రంజాన్ ప్రార్ధనలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

పవిత్ర రంజాన్ పండుగ పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా ఖాజా నగర్ లోని ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ఈద్గా వేలమంది ముస్లిం సోదరులు ఒకేచోట ప్రార్ధనలు చేసుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉందని, ఈద్గా అభివృద్ధికి మీ అందరితో పాటు ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దటైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సహనాన్ని, దానదయా గుణాన్ని, సోదరభావాన్ని, శాంతి సామరస్యాలను పెంపొందించే పవిత్ర పర్వదినం రంజాన్ ను ముస్లిం సోదర సోదరీమణులందరు ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు పట్వారి శశిధర్, గోపాల్, నీరుడి రాజు, గుడ్ల శ్రీనివాస్, లింగం, సుధాకర్, మోజెస్, బుల్లెట్ రవి తదితరులు పాల్గొన్నారు.





### ఘనంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కాలనీవాసులు, మిత్రులు**

**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

వెంకటేశ్వర నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాపిరెడ్డి నగర్ లో గల రెడ్డి సంక్షేమ సంఘం లో అంగరంగ వైభవంగా జరిగింది. చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాపిరెడ్డి నగర్ నుండి, ఇతర కాలనీవాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శ్రీధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 121 డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీధర్ రెడ్డిచే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కూకట్ పల్లి నియోజక వర్గ డివిజన్ సీనియర్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల సీనియర్ నాయకులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత వర్గం ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం





**గద్వాల జిల్లా ప్రతినిధి(గట్టు), మార్చి 21 (ప్రభాత ఉదయం)**

శనివారం గట్టు మండల కేంద్రంలోని రైతు వేదికలో గట్టు చేనేత సహకార సంఘం అధ్వర్యంలో ఆప్కో మాజీ డైరెక్టర్, గట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దోమ వీరన్న అధ్యక్షతన చేనేత సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత వర్గం నుంచి ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, గద్వాల మున్సిపల్ ఎన్నికల్ గెలుపొందిన కౌన్సిలర్ లను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో గద్వాల మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, ఆరగిద్ద గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ యం.డి.రఫి, 2వ వార్డు మెంబర్ జి.విరుపాక్షి, గొర్ల ఖాన్ దొడ్డి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మెంబర్ ముని స్వామి, తిరుపతి, మాచర్ల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పి.జి.శంకరమ్మ,కనికె వెంకటేష్, రాజోలి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వంక మహేష్ , సిరిసాల మధు, గొరకల్లు వీరేష్,చాంద్ పాషా,మల్లెంపల్లె గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మాచాని తిమ్మప్ప, వార్డు మెంబర్ పూజారి రమేష్, సిందనూర్ గ్రామ పంచాయతీ వార్టు మెంబర్ వినోద్, తదితరులు ఉన్నారు. సన్మాన గ్రహిత, జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్ మాట్లాడుతూ విజేతలను ఘనంగా సన్మానించుకోవడం మంచి శుభపరిణామం, ఎల్లవేళలా పరస్పరం సహకరించుకుంటూ పోగు బంధాన్ని బలపరచుకుని మన చేనేత కార్మికుల ఐక్యతను చాటాలని, చేనేత వర్గం లో బలమైన నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గం కూనె చంద్రశేఖర్, బుదారపు లక్ష్మి నారాయణ, సిరసాల నాగరాజు, కూనె శంకరప్ప,బుదారపు అయ్యప్ప, మల్లెంపల్లి లక్ష్మి నారాయణ, బుదారపు చంద్రశేఖర్, గోరంట్ల గోవిందు, జేరుబండి జయన్న, మెడికల్ జయన్న, సంఘ సర్వ సభ్యులు, చేనేత అనుబంధ వర్గాల నాయకులు, కార్మికులు మరియు పాల్గొన్నారు .



### రంజాన్ మాసం

# ఎంతో పవిత్రమైంది

**ముస్లిం సోదరులకు**
**రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్**

**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

రంజాన్ ముగింపు సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ముసాపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చున్ను పాషా ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మోసిన్, జాకీర్, తూము వేణు, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సప్పిడి భాస్కర్, పెంటయ్య, తూము వినయ్, కర్రెమ్మ, నారాయణ, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో దళితులకు భారీ కోత

### జిల్లా కేంద్రం లోరాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

### బడ్జెట్ లో చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ ఊసేలేదు

### కెవిపిఎస్ జిల్ల ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 21(ప్రభాత ఉదయం):**

2026 - 27 ఆర్థిక సంవత్సరానికి న రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 3.24.254కోట్ల రూ. లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితులకు భారీ కోత పెట్టారని, 40వేల కోట్ల రూ. ల నుండి 11.784 కోట్ల రూ లకు తగ్గించి దళితులను మోసగించారని, ప్రభుత్వం ఆర్బాటంగా ప్రకటించిన చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ ఊసెత్త లేదని బడ్జెట్లో దళితులను మోసగించిన తీరుపై శనివారం జనగామ జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తోటి దేవదానం అధ్యక్షత వహించగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ మాట్లాడుతూ దళితుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనే దళితులను మోసగించిందని, బడ్జెట్లో దళిత సంక్షేమానికి ప్రభుత్వ కేటాయింపులకు విడుదలకు ఖర్చుకు మధ్యన ఏమాత్రం పొంతన ఉండటం లేదని విమర్శించారు. గత బడ్జెట్ లో 40 వేల కోట్ల రూపాయలు కాగితాల్లో కేటాయించి 19 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి అందులో 14 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు చూపించారని చెప్పారు. 9 శాఖలు నయా పైసా ఖర్చు చేయలేదని విమర్శించారు.2026-27 సంవత్సరానికి ఈ ఆర్థిక సంవత్సరానికి 11784కోట్ల రూ. లు కేటాయించారని,. ఎస్సి ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ఎక్స్ గ్రేషియోలు వేలాది మంది కి బాధితులకు బడ్జెట్ లేమి తో అందలేదన్నారు. కులాంతర వివాహితుల ప్రోత్సాహకాలు రెండేండ్లుగా పెండింగ్ లో ఉన్నాయని, మొత్తం ఎస్సీ సంక్షేమం పైన ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్లో ప్రతి ఏట అంకెలు మాత్రమే ఉంటున్నాయని అవి ఖర్చుకు నోచుకోకపోవడంతో దళితుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం దక్కట్లేదని, విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురికావడం ఆత్మహత్యలు జరగడం పరిపాటిగా మారిందన్నారు. హాస్టల్ అద్దె భవనాల కిరాయిలు చెల్లించకపోవడం, బెస్ట్ అవైలె బుల్ స్కూల్ పిల్లలకు బడ్జెట్ ఇవ్వకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను నానా రకాలుగా ఇబ్బందులు పెట్టిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.రాజీవ్ యువశక్తి పథకం క్రింద 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ప్రభుత్వం 6000కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారు అవి ఏమాత్రం సరిపోవు అన్నారు ఎస్సీ జనాభా 18% ఉండగా ప్రభుత్వ కేటాయింపులు జనాభా దమాషా ప్రకారంగా లేవన్నారు. గత మూడేళ్ల కాలంలో కేటాయించిన బడ్జెట్ పెట్టిన ఖర్చు మొత్తం దళితుల బడ్జెట్ పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జోగు ప్రకాష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, నక్క మంజుల, సిరిగిరి కిష్టయ్య, గడ్డం చంద్రకళ, ఓద్య నాయక్, నాగిల్ల విజయ్, గౌతమ్, వంశి, కోటి తదితరులు పాల్గొన్నారు



రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కెవిపిఎస్ నాయకులు



## ఈనెల 23న తలపెట్టిన

# చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

### తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపు

**రాజేంద్రనగర్, మార్చి 21(ప్రభాత ఉదయం)**

తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి శనివారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలో వివిధ ప్రాంతాలలోని కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. కాటేదాన్ ప్రాంతంలోని రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మికులకు ఈనెల 23 తేదీ న ( సోమవారం ) ఇంద్ర పార్క్ దగ్గర తలపెట్టిన మహాధర్న కార్యక్రమంలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు . తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టించుకోవాలని. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అనేక సమస్యల మీద జరగబోయే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. మైలార్ దేవ్ పల్లి లో రాజేంద్రనగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు సాయిలు, టి ఆనంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఇంద్ర పార్క్ దగ్గర జరుపున్నాను జయప్రదం చేయాలని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఏ రాజు, శ్రీను, రాజు, సంతోష, లక్ష్మమ్మ, మంగమ్మ, శంకరమ్మ, కార్మికులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో - రైతు ఉత్సవాలు

### పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొనాలి:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 21(ప్రభాత ఉదయం):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా.. వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు ఉత్సవాల్లో భాగంగా నేడు సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం చెందిన నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద సంఖ్య లో రైతులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటన లో కోరారు. ఇప్పటికే మన జనగామ జిల్లా నుండే కాకుండా పలు ఇతర జిల్లాల నుండి నర్మెట్టలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ఏర్పాటుచేసిన వివిధ ఎగ్జిబిషన్, స్టాల్స్ ను గత మూడు రోజులుగా పలువురు రైతులు సందర్శిస్తున్నరన్నారు అయితే నేడు ముఖ్యమంత్రి సమక్షంలో రైతు భరోసా నిధుల విడుదల కూడా జరుగుతున్న సందర్భంగా...మన జిల్లా నుండి కూడా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని.. అందుకు సంబందించి వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేసారన్నారు.జిల్లా లోని 12 మండలాల నుండి 39 ప్రత్యేక ఆర్టీసీ బస్సులలో రైతులు ఈ కార్యక్రమంలో హాజరు కావడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యయన్నారు.అదేవిధంగా జిల్లాలో గల 1,98, 072 మంది రైతులకు తొలి విడతగా ఒక ఎకరం వరకు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతులు, మహిళా రైతులు, యువ రైతులు, అభ్యుదయ రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.



సమావేశంలో అఖిలపక్ష నాయకులు

## ఈనెల 26న జేఏసీ ఆధ్వర్యంలో

# చలో అసెంబ్లీ

### చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించడం కోసం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 21(ప్రభాత ఉదయం):**

జనగామ నియోజకవర్గం లోని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనలో భాగంగా అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వాసవి గార్డెన్ లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చేర్యాల ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ లక్షసాధనలో భాగంగా చలో అసెంబ్లీకి ఈనెల 26న జేఏసీ పిలుపునిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం రాజకీయ పక్షాలు, మేధావులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలు, వివిధ పక్షాలు కలసి వచ్చి విజయవంతం చేయాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు మరియు బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, సిపిఐ,టీడీపీ టిఎస్, ఎంఆర్పిఎస్, తదితర ముఖ్య నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వ బడ్జెట్ ఇది ప్రజల ప్రశంసలు అందుకున్న బడ్జెట్:

### తెలంగాణబీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ షన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**హైదరాబాద్ మార్చి 21(ప్రభాత ఉదయం)**

రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా, ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు నిదర్శనం 2026- 27 ఆర్థిక బడ్జెట్ అని, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం,దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అందుకు కాంగ్రెస్ నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు అందజేస్తున్నానని, తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రికార్డ్ స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ ముందుకు సాగుతూ ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు కాపలాధారుగా ఉంటూ వారి అభ్యున్నతి కోసమే ఈ బడ్జెట్ అత్యంత చిత్తశుద్ధితో రూపొందించడం జరిగిందని అన్నారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన ప్రగతిని సాధించిందని దేశ జిడిపి వృద్ధిరేటు 9.8 శాతం నుండి 8 శాతానికి తగ్గి మందగమనంలో ఉన్నప్పటికీ తెలంగాణ వృద్ధి రేటు 10.6 శాతం నుండి10.7 శాతానికి మెరుగుపడడం విశేషమని అన్నారు. ప్రస్తుతం ధరల ప్రకారం రాష్ట్ర జి ఎస్ డి పి 17,82,198 కోట్ల రూపాయలకు చేరిందని దేశ సగటు వృద్ధిరేటు కంటే తెలంగాణ 2.7 శాతం అధిక వృద్ధిని నమోదు చేస్తుందని ఇందుకు ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమన్వయంతో పని చేయడమే అని అన్నారు. దేశ జిడిపిలో మన రాష్ట్రం ఐదు శాతం వాటాతో బలమైన గ్రోత్ ఇంజన్ గా నిలుస్తుందని మన ప్రభుత్వ ఆర్థిక విధానాలు సరియైన దిశలో సాగుతున్నాయి అనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా బడ్జెట్ రూపొందించడం అభినందనీయమని వెనుకబడిన తరగతుల సంక్షేమానికి బడ్జెట్లో పెద్దపీట వేశారని దీనితో వారి సంక్షేమానికి మరింత సంక్షేమ కార్యక్రమాలు అందే అవకాశం ఉందని అన్నారు.

**మధ్యాహ్న భోజనం పేదలకు వరం**

ముఖ్యంగా బడ్జెట్ లో ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేసిందని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించడం పేద విద్యార్థుల పాలిట వరం అని ఇది అభినందనీయమని ప్రస్తుతం పాఠశాల వరకే ఈ పథకం అమలు జరుగుతుందని దీని కాలేజీ విద్యార్థులకు కూడా అమలు చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించి ఇప్పుడు అమలులో పెట్టిందని పాఠశాలల్లో "ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ స్కీములు" కూడా ఈ బడ్జెట్లో ప్రతిపాదించడం స్వాగతించదగ్గ అంశమని ఈ పథకంతో ఇరవై ఒక్క లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందడం అభినందించదగ్గ అంశమని అన్నారు. ఏది ఏమైనా నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి దార్శినితకు నిదర్శనమని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# బ్రెయిన్ డెడ్ అయిన కొడుకు అవయవాలను దానం చేసిన తల్లిదండ్రులు



**గద్వాల ప్రతినిధి, మార్చి 21(ప్రభాత ఉదయం)**

అన్ని దానల్లో కెల్ల గొప్ప దానం అవయవ దానం అని వారు భావించారు.అల్లారుముద్దుగా పెంచుకున్న కన్న కొడుకు బ్రెయిన్ డెడ్ అయ్యాడు. కానీ కుటుంబ సభ్యులు కన్న పేగు బంధాన్ని తెంచుకుని.. మరో నలుగురిలో తమ కన్న కొడుకుని చూసుకోవాలని ఉద్దేశంతో అవయవదానానికి సిద్ధమయ్యారు.
వివరాలోకి వెళ్లితే.... ఈనెల 17న గద్వాల రైల్వే స్టేషన్ రోడ్డులో ఆర్టీసి బస్సు, బైక్ డీకొన్న సంఘటనలో బైక్ పై వెళ్తున్న అయిజ పట్టణానికి చెందిన రాము సంఘటన స్థలంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ రోడ్డు ప్రమాదంలో మిట్టదొడ్డి గ్రామానికి చెందిన బెల్లంకొండ విష్ణు చైతన్య గుప్తా (17 సంవత్సరాలు) తీవ్రంగా గాయపడ్డాడు. మరో విద్యార్థి గద్వాలకు చెందిన వర్ధన్ కు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రగాయాలైన విష్ణుచైతన్యను హైదరబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. గత 5 రోజులుగా హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విష్ణు చైతన్య శనివారం తుదిశ్వాస విడవడంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అయినప్పటికీ తమ కుమారుడు మరణం మరో నాలుగు కుటుంబాల్లో వెలుగులు నింపాలని..మృతుడి తండ్రి బెల్లకొండ నాగరాజుశెట్టి దంపతులు అవయవ దానం చేయాలని నిర్ణయించుకున్నారు. తమ కుమారుడి మరణానంతరం కూడా 8 ప్రధాన అవయవాలు , 50కి పైగా టిష్యూ భాగాలను దానం చేసి, 8 మంది ప్రాణాలను కాపాడి పలువురికి ఆదర్శంగా నిలిచారు. తుది లాంచనాలు చేసి యువకుడి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా శనివారం సాయంత్రం మిట్టదొడ్డి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608